● టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం



తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు
- ఖైరతాబాద్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి)

● బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు సన్మానం



బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన జి.నిరంజన్‌ను కలిసి అభినందనలు చెబుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, మున్నూరు కాపు సంఘం నాయకుడు మంగళారపు లక్ష్మణ్ తదితరులు - బంజారాహిల్స్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి)

మురళీ ముకుంద్ సభ్యత్వం పునరుద్ధరణ

బంజారాహిల్స్, సెప్టెంబర్ 9(ఆంధ్రజ్యోతి): కోర్టు ఆదేశాలమేరకు జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మాజీ కార్యదర్శి ఎ.మురళీముకుంద్ ప్రాథమిక సభ్యత్వాన్ని సొసైటీ పునరుద్ధరించింది. గతేడాది ఏప్రిల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన సభ్యత్వాన్ని సొసైటీ రద్దు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న కోర్టు సభ్యత్వం పునరుద్ధరించాలని సొసైటీకి సూచించింది. ఈ మేరకు రెండు రోజుల క్రితం జరిగిన సర్వసభ్య సమావేశంలో మురళీముకుంద్ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తున్నట్టు సొసైటీ నిర్ణయించింది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు 11కేవీ స్టేట్ హోమ్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 1.30 నుంచి మధ్యాహ్నం 3 గంట వరకు 11కేవీ యూసుఫ్‌గూడ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ శాలివాహన నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

12న ఐటీఐ కాలేజీలో జాబ్‌మేళా

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 12వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వందన ఒక ప్రకటనలో తెలిపారు. మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో ఆ రోజు ఉదయం 11 గంటలకు టాటా కంపెనీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పాసైన అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు (ఒరిజినల్, జిరాక్స్)తో మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్:8328428933 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రాజీవ్ నగర్ సంక్షేమ సంఘం కార్యవర్గం ఏకగ్రీవం

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్లోని రాజీవ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ కమ్యూనిటీహాల్‌లో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి డాక్టర్ ఎం ప్రసాదరావు ప్రకటించారు. కాలనీ సంక్షేమ సంఘానికి అధ్యక్షుడిగా కె.వినయసాగర్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ నజీర్, ప్రధానకార్యదర్శిగా డి.చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారిగా ఎస్.మోహనరావు, సంయుక్త కార్యదర్శిగా జి.వివేకానంద, కార్యవర్గ సభ్యుడిగా పి.జగన్నాథం, ఎస్.లక్ష్మీదేవి తదితరులను ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు.



ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

గర్భిణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ నీలిమ ఆస్పత్రిలో సోమవారం నిర్వహించిన గర్భిణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నీలిమ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ మాట్లాడుతూ నొప్పులు లేని ప్రసవం సదుపాయాన్ని అందించడానికి 24 గంటలు తమ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. గర్భిణులకు చేయూత అందించడానికి ప్రతినెలా 9వ తేదీన నీలిమ-9 పేరుతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఉచిత భోజనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, అశోక్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తున్న భూక్య సంజీవనాయక్ తదితరులు

గిరిజనులకు ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయండి

రాంనగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం 12 శాతం రిజర్వేషన్‌లను అన్ని రంగాల్లో అమలు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవనాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని లంబాడీ తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, నాయకులు బానోత్ హుస్సేన్, రాజేష్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలామ్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి డా.ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా వచ్చేనెల 22న న్యూఢిల్లీలో అబ్దుల్ కలామ్ నేషనల్ ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేస్తున్నామని శిఖరం ఆర్ట్ థియేటర్స్ స్థాపక కార్యదర్శి జి.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సంగీతం, నృత్యం, సాహిత్యం, విద్య, వైద్యం, క్రీడ, సినీ, టీవీ, సామాజికసేవ, రాజకీయ, న్యాయ, పారిశ్రామిక, న్యాయవాద, అర్చక, పురోహిత, వాస్తు తదితర రంగాలకు చెందినవారు అవార్డులకు ఈనెల 25లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9494523562 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

క్షేత్రస్థాయి ఫిర్యాదులపై డిస్కం సీరియస్..!

● ప్రతి కార్యాలయంలో అవినీతి సెల్ ఫిర్యాదు నెంబర్లు
● పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదుల స్వీకరణ
● మొదట మెమోలు..తీరుమార్చుకోకపోతే సస్పెన్షన్



హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖలో క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది పనితీరు, అవినీతి ఆరోపణలపై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేకదృష్టి సారించింది. ప్రతి విద్యుత్ కార్యాలయంలో అవినీతి సెల్‌కు సంబంధించిన ఫోన్‌నెంబర్లు అందుబాటులో ఉండేలా 10 వేల పోస్టర్లు డిస్కం కార్యాలయాల్లో అంటిస్తున్నారు. పనిదినాల్లో (వర్కింగ్ డేస్) ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవినీతి ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేకఫోన్ నెంబర్లలో సిబ్బంది అందుబాటులో ఉంటారని అధికారులు చెబుతున్నారు.

నిబంధనల పేరుతో కొంత మంది అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ విద్యుత్ సంస్థలకు చెడ్డపేరు తెస్తున్నారని దీంతో అక్రమాధికారులపై కఠిన చర్యలు తీసుకునేలా డిస్కం సీఎండీ ముషారఫ్ ఫరూఖీ దృష్టి సారించారు. ఫిర్యాదులు వచ్చే అధికారులు, సిబ్బందిపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేయించడంతో పాటు తప్పుచేసినట్లు తేలితే కఠినచర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు.

విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బంది ముందు మెమోలు జారీచేస్తామని, అప్పటికీ వారితీరు మార్చుకోకపోతే సస్పెండ్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. దక్షిణ డిస్కం పరిధిలో మొత్తం 20 సర్కిళ్లు ఉండగా గ్రేటర్‌జోన్ పరిధిలో 10 సర్కిళ్లు ఉన్నాయి. శివారు ప్రాంతాల్లోని సర్కిళ్ల నుంచి విద్యుత్‌శాఖ ప్రధాన కార్యాలయానికి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి. అవినీతి ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 040-23454884, 7680901912 నెంబర్లకు పనిదినాల్లో ఫిర్యాదు చేయొచ్చని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

తెలంగాణ తెలుగు ఔన్నత్యాన్ని ఎలుగెత్తిన మహనీయుడు కాళోజీ

● హెచ్‌సీయూ తెలుగు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుక



కాళోజీ జయంతి సభలో ఆచార్య రాములు, వెంకటేశ్వరరావు, వారిజారాణి, త్రివేణి తదితరులు

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాష, యాస కోసం 'నా గొడవ' ద్వారా తన జీవిత పర్యంతం పరితపించిన గొప్ప మానవతావాది ప్రజాకవి కాళోజీ అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు కొనియాడారు. కాళోజీ జీవితం, వ్యక్తిత్వం, సాహిత్యంలోని గొప్పతనాన్ని విశ్లేషిస్తూ ప్రసంగించారు. తెలంగాణ తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా సోమవారం సెంట్రల్ వర్సిటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి జయంతి సభ జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ నిజాం వ్యతిరేక పోరాటంలో కాళోజీ పాత్రను గుర్తుచేశారు. పత్రికలు, పాలకుల భాష మాత్రమే ప్రజల భాష కాదని, ప్రజా వ్యవహారంలోని భాషను సగౌరవంగా ఆదరించాలని నినదించిన భాషావాది కాళోజీ అని అభివర్ణించారు.

ఆచార్య పి.వారిజారాణి మాట్లాడుతూ పీడిత వర్గ నిర్మూలనే లక్ష్యంగా కాళోజీ కవిత్వం రాశారని, ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం అసమానతలను నిలదీస్తుందని అన్నారు. కాళోజీ భాషా వైవిధ్యం అంశంపై పి.విజయ్‌కుమార్ మాట్లాడారు. తెలంగాణ సజీవ భాషలోని ఔన్నత్యాన్ని వెలుగెత్తిచాటిన మహనీయుడుగా కాళోజీని కొనియాడారు. ఆచార్య వి.త్రివేణి, తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య డి.విజయలక్ష్మి, భూక్యా తిరుపతి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్‌నాయక్ తదితరులు కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ బీరప్ప తదితరులు

నిమ్స్‌లో..

సనత్‌నగర్: ప్రజాకవి కాళోజీ జీవితం యువతకు ఆదర్శమని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ కాళోజీ ఆశించినట్లు స్వయం పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిదని, ముఖ్యంగా వైద్య రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పేదలందరికీ ఆరోగ్యశ్రీలో మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డా.శాంతివీర్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజ్ కుమార్, శ్రీనివాస్ రావు, లైజనింగ్ ఆఫీసర్ మార్త రమేష్, రాధిక తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

వైభవంగా కొనసాగుతున్న గణేశ్ ఉత్సవాలు

అమీర్‌పేట, బోరబండ, సనత్‌నగర్, పంజాగుట్ట, బేగంపేట, ఎర్రగడ్డ ప్రాంతాల్లో గణేశ్ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం బల్కంపేటలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, ఖైరతాబాద్ మహాగణపతికి సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా.కోట నీలిమ, నిమ్స్ ఆవరణలో మహాగణపతికి నిమ్స్ సంచాలకులు బీరప్ప, మిగతా ప్రాంతాల్లో నిర్వాహకులు, భక్తులు, తదితరులు పూజలు చేశారు.
- అమీర్‌పేట/ బోరబండ/ సనత్‌నగర్/ పంజాగుట్ట/ బేగంపేట/ ఎర్రగడ్డ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి)



భారీ గణపతిని దర్శించుకున్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా.కోటనీలిమ, నాయకులు



బల్కంపేటలోని శ్రీవరసిద్ధి వినాయక మండపంలోని గణేశ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, నివాసితుల సంక్షేమ సంఘం నిర్వాహకులు

● అమీర్‌పేటలో వినాయకనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తులు తదితరులు పూజలు చేశారు.

బోరబండ డివిజన్‌లో..

బోరబండ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో మండపాల్లో కొలువైన బొజ్జ గణపయ్యకు భక్తులు, మండప నిర్వాహకులు పూజలు చేశారు. సైట్-2లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డివిజన్ కన్వీనర్ సురేష్‌గౌడ్ పూజలు చేశారు. ఎస్సార్టీనగర్‌లో గణపతి మండపంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పవనం శివశంకర్ తదితరులు పూజలు చేశారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

● మట్టి గణపతులను పూజించి పర్యవరణాన్ని కాపాడుదామని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హాబీబా సుల్తానా అన్నారు. బోరబండ బస్‌స్టాప్‌లో భక్తులకు మట్టి గణపతులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

● సనత్‌నగర్‌లోని రవీంద్రనగర్ కాలనీలోని వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో కాలనీ ప్రెసిడెంట్ విజయ్‌సింగ్, జనరల్‌సెక్రటరీ ఎన్.వెంకటరమణారెడ్డి, ఉమామహేశ్వర్, సత్యనారాయణ, నీలం రమేష్, రాజు, మాధుర్, పి.రామ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఎర్రగడ్డ పరిధిలోని రాజీవ్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు కిలారి సత్యనారాయణ, హేమలక్ష్మీచౌదరి అందజేశారు.

నిమ్స్‌లో గణపతికి పూజలు

నిమ్స్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతికి నిమ్స్ సంచాలకులు నగరి బీరప్ప సోమవారం పూజలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 ఏళ్ల నుంచి నిమ్స్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గణపతిని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది, చికిత్స పొందే రోగులు, వారి సహాయకులు అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరనన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శాంతివీర్, లైజన్ ఆఫీసర్ మార్తా రమేష్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



సైట్2లో కుంగిన మ్యాన్‌హోల్



సైట్3లో ధ్వంసమైన మ్యాన్‌హోల్



సాయిబాబానగర్‌లో కుంగిన మ్యాన్‌హోళ్లు

ధ్వంసమైన రోడ్లు, మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలి

బోరబండ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్ పరిధిలోని పలు బస్తీల రోడ్లు, మ్యాన్‌హోళ్లు ధ్వంసమయ్యాయి. బోరబండలోని సైట్-3, సాయిబాబానగర్, బంజారనగర్, రహ్మత్‌నగర్, టి.అంజయ్యనగర్, రాజీవ్‌నగర్, కల్యాణ్‌నగర్, వీడియోగల్లీ, జవహర్‌నగర్‌లో రహదారులు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న రోడ్లుకు, ధ్వంసమైన మ్యాన్‌హోళ్లకు తక్షణమే అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అంజయ్యనగర్‌లో ధ్వంసమైన రోడ్డు, కుంగిన మ్యాన్‌హోల్



రాజీవ్‌నగర్‌లో ధ్వంసమైన రోడ్డు, నిలిచిన వర్షపు నీరు

మహిళా పోలీస్‌స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని..

బేగంపేట, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకుని.. ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... తుకారంగేట్‌కు చెందిన పత్తిపాటి అఖిల్, సరిత భార్యాభర్తలు. భర్త డ్రైవర్. వచ్చిన ఆదాయంతో నిత్యం మద్యం తాగి భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో భార్య మహిళాపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో కౌన్సిలింగ్ కోసం పోలీసులు అఖిల్‌ను స్టేషన్‌కు పిలిచారు. ఈ క్రమంలో అఖిల్ తన వెంట బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్‌ను స్టేషన్‌లోనే ఒంటిపై పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. పోలీసులు తేరుకుని మంటలను ఆర్పివేశారు. స్వల్ప గాయాలకు గురయిన అతన్ని చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీంతో అఖిల్‌పై బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిత్యం తాగొచ్చి చిత్ర హింసలకు గురి చేయడంతో భర్త అఖిల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశానని, ఈ సంఘటనలో పోలీసుల తప్పేమీ లేదని, భర్త నుంచి తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కావాలని సరిత తెలిపారు.

కండక్టర్‌ను దుర్భాషలాడి, దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



నిందితుడు విజయేందర్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో ఉన్న కండక్టర్‌పై అకారణంగా దాడిచేసిన వ్యక్తిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ నుంచి పటాన్‌చెరు వెళుతున్న బస్‌లో బానోత్‌రాణి కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న జీడిమెట్ల పంచశీల ఎన్‌క్లేవ్‌కు చెందిన విజయేందర్‌రెడ్డి(56) అకారణంగా కండక్టర్‌ను దుర్భాషలాడాడు. దాడి కూడా చేశాడు. వెంటనే స్పందించిన డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేపీహెచ్‌బీ పోలీసులు విజయేందర్‌రెడ్డిని అరెస్ట్ చేశాడు. పోలీసులు ఎందుకు కండక్టర్‌పై దాడి చేశావని ప్రశ్నించగా కండెక్టర్ ముఖానికి స్కార్ఫ్ కట్టుకుందని, అందుకని దాడి చేశానని చెప్పాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌బీఐ మేనేజర్ భార్య ఆత్మహత్య



రంజిత పి.మలీయా (ఫైల్)

బేగంపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తల్లి మరణించిన నాటి నుంచి మానసికస్థితి సరిగా లేక తీవ్ర మనోవేదనకు గురైన ఎస్‌బీఐ బ్యాంకు ఓ మేనేజర్ భార్య ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన బేగంపేటలోని ఎయిర్‌లైన్స్ కాలనీలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కేరళకు చెందిన హరీష్ జి.ప్రభు, రంజితపి.మలీయా(37) దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. హరిష్‌జి.ప్రభు ఎస్‌బీఐలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల అతనికి హైదరాబాద్‌కు బదిలీ కావడంతో ఫ్యామిలీతో నగరానికి వచ్చి బేగంపేటలోని ఎయిర్‌లైన్స్ కాలనీలోని కోరల్ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటున్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో భార్య తల్లి మరణించింది. దీంతో రంజిత పి.మలీయా తీవ్ర మనోవేదనతో అనారోగ్యానికి గురై చికిత్స తీసుకుంటోంది. సోమవారం ఉదయం 8.30 గంటలకు హరీష్ జీ.ప్రభు బ్యాంకుకెళ్లారు. కొద్దిసేపటికే అపార్ట్‌మెంట్‌కు చెందిన వారు ఫోన్ చేసి మీ భార్య భవనంపై నుంచి పడి చనిపోయిందని చెప్పడంతో ఇంటికిచేరుకున్నారు. భవనం ఆరో అంతస్థు పైన ఉన్న టెర్రాస్‌పై నుంచి క్రింద పడడంతో రంజితపి.మల్లీయా అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహన్ని పోస్టుమార్టం కోసం గాంధీఆస్పత్రి మార్చురీకి తరలించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫైనాన్స్ వాహనం అమ్మి.. దాడి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): ఫైనాన్స్‌లో ఉన్న వాహనం అమ్మడమే కాకుండా అదేమిటని అడిగితే దాడి చేసిన సంఘటనపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కా సాయి అనే యువకుడు పంజాగుట్టలో ఉంటూ డిగ్రీ చదువుతున్నాడు. గతనెల పంజాగుట్టకు చెందిన శివ అనే యువకుడి వద్ద యాక్టివా వాహనాన్ని రూ.15వేలకు కొన్నాడు. అతను ఎలంటి డాక్యుమెంట్లూ ఇవ్వలేదు. సాయి ఆ యాక్టివాను వాడుకుంటూ ఉన్నాడు. ఈనెల 5వతేదీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది ఈ వాహనంపై రూ.50వేల ఫైనాన్స్ ఉందని తీసుకుని వెళ్లారు. ఈ విషయాన్ని శివకు తెలపగా అతను సాయిపై దుర్భాషలాడాడు. ఈనెల 7వతేదీ సాయంత్రం పంజాగుట్టలోని వినాయక విగ్రహం వద్దకు సాయి పూజకు వెళ్లగా అక్కడ శివ కలిశాడు. మాట్లాడదామని మైత్రివనం వద్దకు తీసుకొచ్చి అక్కడ సాయిని తిడుతూ శివ దాడి చేశాడు. దీంతో సాయి గాయాలపాలయ్యాడు. ఈ మేరకు బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుడిలో పూజచేస్తున్న మహిళతో అసభ్య ప్రవర్తన

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గుడికి వచ్చిన మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వెంగళరావునగర్‌లో నివాసం ఉంటున్న 30ఏళ్ల మహిళ ఈవెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తోంది. గతనెల 29న ఆమె అమ్మమ్మతో కలిసి అన్నదానం చేయడానికి సాయిబాబా దేవాలయానికి వెళ్లింది. అక్కడ పూజలో ఉండగా మధురానగర్‌కాలనీలో నివసించే వీరస్వామి ఆమె నడుము, భుజంపై గట్టిగా పట్టుకున్నాడు. దీంతో భయపడి కేకలు వేసింది. దీంతో ఆమె దేవాలయ కమిటీకి ఫిర్యాదు చేసింది. వారు అతనిని పిలిచి గట్టిగా అడిగినా.. అతనిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించలేదు. దీంతో బాధిత మహిళ షీటీమ్ ద్వారా మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అధికారులతో సమస్యలపై చర్చిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

పార్సిగుట్టలో కార్పొరేటర్ హేమ పర్యటన

బౌద్ధనగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): పార్సిగుట్టలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ అధికారులతో కలిసి పర్యటించారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, మంచినీటి సరఫరా సవ్యంగా లేదని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. సమస్యలపై కార్పొరేటర్ అధికారులతో చర్చించారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం విద్యాసాగర్, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్, జలమండలి మేనేజర్ ప్రియాంక, జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

12న ఐటీఐ కాలేజీలో జాబ్‌మేళా

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 12వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వందన ఒక ప్రకటనలో తెలిపారు. మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో ఆ రోజు ఉదయం 11 గంటలకు టాటా కంపెనీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పాసైన అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు (ఒరిజినల్, జిరాక్స్)తో మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్: 8328428933 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.



కోదండరెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎంపీ వి. హనుమంతరావు

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

రాంనగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి అన్నారు. కోదండరెడ్డికి సోమవారం బాగ్‌అంబర్‌పేటలో మాజీ ఎంపీ వి. హనుమంతరావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కోదండరెడ్డి మాట్లాడుతూ.. పదవికి న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు లక్ష్మణ్‌యాదవ్, పుల్ల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తున్న భూక్య సంజీవనాయక్

గిరిజనులకు ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయండి

రాంనగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం 12 శాతం రిజర్వేషన్‌లను అన్ని రంగాల్లో అమలు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవనాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని లంబాడీ తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, నాయకులు బానోత్ హుస్సేన్, రాజేష్, భాస్కర్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ మేనేజర్ భార్య ఆత్మహత్య



రంజిత పి.మలీయా (ఫైల్)

బేగంపేట, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీఐ మేనేజర్ భార్య ఆత్మహత్య చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కేరళకు చెందిన హరీష్ జి. ప్రభు రంజిత పి. మలీయా దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రభు ఎస్‌బీఐలో మేనేజర్‌గా పని చేస్తున్నారు. అతడికి ఇటీవల హైదరాబాద్ బదిలీ కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చి బేగంపేటలోని ఎయిర్‌లైన్స్ కాలనీలో కోరల్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. ఏప్రిల్‌లో రంజిత తల్లి మృతిచెందింది. అప్పటి నుంచి ఆమె తీవ్ర మనోవేదనతో బాధపడుతోంది. సోమవారం ఉదయం 8.30 గంటలకు హరీష్ బ్యాంకుకు వెళ్లారు. కొద్దిసేపటికే అపార్ట్‌మెంట్‌కు చెందిన వారు ఫోన్ చేసి మీ భార్య భవనంపై నుంచి పడి చనిపోయిందని ఆయనకు చెప్పడంతో వెంటనే ఇంటికి చేరుకుని చూడగా చనిపోయి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిప్పంటించుకుని పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నం

బేగంపేట, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. తుకారాంగేట్‌కు చెందిన పత్తిపాటి అఖిల్, సరిత భార్యాభర్తలు. అఖిల్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వచ్చిన ఆదాయంతో నిత్యం మద్యం తాగి భార్యను వేధిస్తుండడంతో ఆమె బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కౌన్సెలింగ్ కోసం పోలీసులు అఖిల్‌ను స్టేషన్‌కు పిలిచారు. అవమానంగా భావించిన అతడు తనవెంట బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్‌ను స్టేషన్‌లోనే శరీరంపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. పోలీసులు వెంటనే మంటలను ఆర్పివేశారు. స్వల్పంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు యత్నించిన అఖిల్‌పై కేసు నమోదు చేశారు. నిత్యం మద్యం తాగి వచ్చి చిత్రహింసలకు గురిచేయడంతో భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేశానని, ఆయన నుంచి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని సరిత కోరారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి..

బర్కత్‌పుర, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లి - యాకుత్‌పుర రైల్వే స్టేషన్ల మధ్య 40 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి సోమవారం రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి ఆత్మహత్యకుగల కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనాలను ఢీకొన్న కారు

- ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

పహాడీషరీఫ్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): కారు అదుపుతప్పి రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరు యువకులు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాలాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగనాయక కాలనీకి చెందిన శంకర్, అనిత వివాహం ఇటీవల జరిగింది. ఆదివారం రాత్రి ఇద్దరు ద్విచక్రవాహనం(యాక్టివా)పై బాలాపూర్ గణేశ్ మండపంలో పూజలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. అదే సమయంలో ఆరిఫ్ అనే వ్యక్తి బైక్‌పై అపోలో ఫార్మసీకి వెళుతున్నాడు. పహాడీషరీఫ్ సమీపంలోని ఏరోసిటీ వద్ద వేగంగా వచ్చిన ఐ10 కారు డ్రైవరు మరో కారును ఓవర్ టేక్ చేసే ప్రయత్నం చేశాడు. కారు అదుపుతప్పడంతో ఎదురుగా వస్తున్న బైక్, యాక్టివాలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో యాక్టీవ పై ప్రయాణిస్తున్న శంకర్ అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య అనితాకు త్రివ గాయాలయ్యాయి. బైక్‌పై వెళ్తున్న ఆరిఫ్‌కు త్రివ గాయాలయ్యాయి. స్థానికులు బాలాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి శంకర్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి, గాయాల పాలైన అనిత, ఆరిఫ్‌లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకున్న బాలాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మధురానగర్‌కాలనీలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మహిళలు



బోయిన్‌పల్లిలో రాణాప్రతాప్ యువసేన ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన జంపన ప్రతాప్, అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి తదితరులు

లంబోదరుడికి ఘనంగా పూజలు

బౌద్ధనగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ రకాల సెట్టింగ్‌లతో, విద్యుత్ దీపాలతో వినాయక మండపాలను ఏర్పాటుచేశారు. సీతాఫల్‌మండి టీఆర్‌టీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన మండపంలో నందిపై వినాయకుడి విగ్రహం భక్తులను ఆకట్టుకుంది. వారాసిగూడ చౌరస్తాలో గుడ్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముంబాయి తరహా చింతామణి వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంటుంది. మధురానగర్‌కాలనీ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండపంలో వినాయకుడి విగ్రహం వద్ద బీజేపీ నాయకురాలు మేకల కీర్తిహర్షకిరణ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనిత, అనూష, కళావతి, శోభ, సరోజ తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీనగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

రాంనగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల సమితి జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి కోరారు. సోమవారం చిక్కడపల్లిలోని జేఏసీ కార్యాలయంలో ఉద్యమకారుడు పి. ప్రఫుల్‌రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల సమితిని తెలంగాణ ఉద్యమకారుల సమితి జేఏసీగా మార్చామన్నారు. ఇక నుంచి జేఏసీ పేరుతో కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం తీర్మానించిందన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతోపాటు నాలుగు గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, నెలకు రూ. 30 వేల పెన్షన్, ఉచిత బస్‌పాస్ సౌకర్యం, రూ. 2 లక్షల ఆరోగ్యబీమా కల్పించాలని, వంద ఎకరాలలో ఉద్యమకారుల స్మృతి వనం ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు కోటి రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అడ్వకేట్ జేఏసీ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, వైస్ చైర్మన్ ప్రజోతికుమార్, నాయకులు బత్తుల సోమన్న, రాములు, చంద్రన్న ప్రసాద్, సాయిలు, రంగారెడ్డి, గంటి చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల సమితి జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి తదితరులు

తెలంగాణ తెలుగు ఔన్నత్యాన్ని ఎలుగెత్తిన మహనీయుడు కాళోజీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాష, యాస కోసం 'నా గొడవ' ద్వారా తన జీవిత పర్యంతం పరితపించిన గొప్ప మానవతావాది ప్రజాకవి కాళోజీ అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు కొనియాడారు. తెలంగాణ తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా సోమవారం వర్సిటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పత్రికలు, పాలకుల భాష మాత్రమే ప్రజల భాష కాదని, ప్రజా వ్యవహారంలోని భాషను సగౌరవంగా ఆదరించాలని నినదించిన భాషా వాది కాళోజీ అని అభివర్ణించారు. ఆచార్య పి. వారిజారాణి మాట్లాడుతూ పీడిత వర్గ నిర్మూలనే లక్ష్యంగా కాళోజీ కవిత్వం రాశారని, ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం అసమానతలను నిలదీస్తుందని అన్నారు. కాళోజీ భాషా వైవిధ్యం అంశంపై పి. విజయ్‌కుమార్ మాట్లాడారు. తెలంగాణ సజీవ భాషలోని ఔన్నత్యాన్ని వెలుగెత్తిచాటిన మహనీయుడుగా కాళోజీని కొనియాడారు. కార్యక్రమంలో ఆచార్య వి. త్రివేణి, తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య డి. విజయలక్ష్మి, భూక్యా తిరుపతి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్ తదితరులు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



కాళోజీ నారాయణరావుకు నివాళులర్పిస్తున్న జనార్దనమూర్తి తదితరులు

వాడుక భాషలో నారాయణరావు కవితలు

చిక్కడపల్లి: తెలంగాణ ఏర్పాటు కోసం ప్రజలపక్షం వహించి ఉద్యమించిన యోధుడు కాళోజీ నారాయణరావు రాసిన కవితలు జనసామాన్య వాడుక భాషలో ఉంటాయని వక్తలు అన్నారు. త్యాగరాయగాన సభ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి సోమవారం నిర్వహించారు. కాలమిస్ట్ జయసూర్య మాట్లాడుతూ.. నారాయణరావు రాసిన సాహిత్యం పరిమితమేనని, ఆయన అపరిమిత పోరాటస్ఫూర్తి రగిలించారన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి ఫిర్యాదులపై డిస్కం సీరియస్..!

- ప్రతి కార్యాలయంలో అవినీతి సెల్ ఫిర్యాదు నెంబర్లు
- పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదుల స్వీకరణ
- మొదట మెమోలు.. తీరు మార్చుకోకపోతే సస్పెండ్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖలో క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది పనితీరు, అవినీతి ఆరోపణలపై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేక దృష్టిసారించింది. ప్రతి విద్యుత్ కార్యాలయంలో అవినీతి సెల్‌కు సంబంధించిన ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉండేలా 10 వేల పోస్టర్లు డిస్కం కార్యాలయాల్లో అంటిస్తున్నారు. పనిదినాల్లో (వర్కింగ్‌డేస్) ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవినీతి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక ఫోన్ నెంబర్లలో సిబ్బంది అందుబాటులో ఉంటారని అధికారులు చెబుతున్నారు. నిబంధనల పేరుతో కొంతమంది అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ విద్యుత్ సంస్థలకు చెడ్డపేరు తెస్తున్నారని, దీంతో అక్రమాధికారులపై కఠిన చర్యలు తీసుకునేలా డిస్కం సీఎండీ ముషారఫ్ ఫరూఖీ దృష్టిసారించారు. ఫిర్యాదులు వచ్చే అధికారులు, సిబ్బందిపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేయించడంతో పాటూ తప్పుచేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందికి ముందు మెమోలు జారీ చేస్తామని, అప్పటికీ వారితీరు మార్చుకోకపోతే సస్పెండ్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. దక్షిణ డిస్కం పరిధిలో మొత్తం 20 సర్కిళ్లు ఉండగా గ్రేటర్‌జోన్ పరిధిలో 10 సర్కిళ్లు ఉన్నాయి. శివారు ప్రాంతాల్లోని సర్కిళ్ల నుంచి విద్యుత్‌శాఖ ప్రధాన కార్యాలయానికి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి. అవినీతి ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 040-23454884, 7680901912 ఈ నంబర్లకు పని దినాల్లో ఫిర్యాదు చేయొచ్చని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తాం

- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ సొసైటీలో సభ్యులు కాకపోయినా అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇంటి స్థలాలు ఇస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన కె.రాములుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. 18ఏళ్ళ గోస ముఖ్యమంత్రి చేతులమీదుగా జవహర్‌లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింతతో తీరిందన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దని అన్నారు. ప్రతీ వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి, కార్యదర్శి వర్కాల యాదగిరి, జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కిరణ్ కుమార్, హెచ్‌యూజే అధ్యక్షుడు సిగా శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శౌకత్ అలీ, తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్ హరి తదితరులు పాల్గొన్నారు.



రాములును సత్కరిస్తున్న మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన 89 దరఖాస్తులను స్వీకరించారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో..

అల్వాల్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి డివిషన్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని ఆమె డీసీని కోరారు. డీసీ శ్రీనివాస్‌రెడ్డి టౌన్‌ప్లానింగ్ డీసీపీ సాంబయ్యతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డీసీ అధికారులను ఆదేశించిరు. దాంతో పాటు వరద ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఈఈ శ్రీకాంతిని కోరారు.

బోడుప్పల్ ప్రజావాణిలో..

ఉప్పల్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ శాఖ కన్వీనర్ జడిగె సుధాకర్, కో కన్వీనర్ తుప్పత్ ఆనంద్, నూకల సాయినరేందర్‌ల ఆధ్వర్యంలో బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, కమిషనర్ రామలింగంను కలిసి గణేష్ మండపాల వద్ద ప్రతిరోజు పారిశుధ్యం చేపట్టాలని కోరారు. అదే విధంగా ప్రజావాణిలో మొత్తం 3 ఫిర్యాదులు వచ్చినట్లు కమిషనర్ రామలింగం తెలిపారు.



నియమితులైన శ్రీగణేశ్ ఉత్సవ సమితి సభ్యులు

శ్రీగణేశ్ ఉత్సవ కమిటీ నియామకం

బౌద్ధనగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని సోమవారం నామాలగుండులో నిర్వహించిన సమావేశంలో శ్రీగణేశ్ ఉత్సవ సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీగణేశ్ ఉత్సవ సమితి చైర్మన్‌గా కె.సత్యం ముదిరాజ్, అధ్యక్షుడిగా కె.అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రామారావు, డి.లక్ష్మీనారాయణ, బ్యాంక్ వెంకట్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సురేష్‌చారి, కోశాధికారిగా కె.శ్రావణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా మారుతీరావు, కామేశ్వరరావు నియమితులయ్యారు. వినాయకచవితి ఉత్సవాల్లో 29 సంవత్సరాలుగా శ్రీగణేశ్ ఉత్సవ సమితి పలు సేవా కార్యక్రమాలు చేపడుతుందని సభ్యులు తెలిపారు. నిమజ్జనం రోజున స్వాగతవేదికలు ఏర్పాటుచేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తామని తెలిపారు.

గణేశ్ మండపాలను సందర్శించిన డీసీపీ

తిరుమలగిరి, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఐపీఎస్ అధికారిని రక్షిత, నార్త్ జోన్ డీసీపీ సాధన రెష్మీ పెరుమాళ్, తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.



నిర్వాహకులతో మాట్లాడుతున్న పోలీసులు



టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకమయిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ బీసీ సంఘం నాయకులతో కలిసి సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, రవికిరణ్, గోద రవీంద్ర పాల్గొన్నారు.
- తార్నాక, ఆంధ్రజ్యోతి



టీపీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్
-సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి

ముఖానికి స్కార్ఫ్ ఎందుకు కట్టుకున్నావు ? అంటూ

మహిళా బస్ కండక్టర్‌ను దుర్భాషలాడి, దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



నిందితుడు విజయేందర్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో ఉన్న కండక్టర్‌పై అకారణంగా దాడిచేసిన వ్యక్తిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ నుంచి పటాన్‌చెరు వెళుతున్న బస్‌లో బానోత్ రాణి కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న జీడిమెట్ల పంచశీల ఎన్‌క్లేవ్‌కు చెందిన విజయేందర్‌రెడ్డి(56) అకారణంగా కండక్టర్‌ను దుర్భాషలాడాడు. అంతేకాకుండా దాడి కూడా చేశాడు. వెంటనే స్పందించిన డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడు విజయేందర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. పోలీసులు ఎందుకు కండక్టర్‌పై దాడి చేశావని ప్రశ్నించగా కండెక్టర్ ముఖానికి స్కార్ఫ్ కట్టుకుందని, అందుకని దాడి చేశానని చెప్పాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

"కాళోజీ బతుకంతా దేశానిది" నాటక ప్రదర్శన

రవీంద్రభారతి, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): కాళోజీ జీవన విధానాన్ని వివరిస్తూ సాగిన బతుకంతా దేశానిది నాటకం ప్రేక్షకుల్ని ఆలోచింపజేసింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా కాళోజీ బతుకంతా దేశానిది నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకానికి కథ, కథనం, దర్శకత్వం శివరామ్‌రెడ్డి వహించారు. కాళోజీ పాత్రలో నటించిన శివరామ్‌రెడ్డి ప్రేక్షకుల్ని మెప్పించాడు. కాళోజీ జీవితంలోని పలు అంశాలకు కళ్లకు కట్టారు. ఇందులో పాత్రధారులుగా అనిల్ భైరు, రిషి, మోహన్, అజ్ చంద్ర, లక్ష్మణ్, దానిష్ అలీ, ప్రతినవ్ రెడ్డి, సామ్, శ్రీనివాస్ తదితరులు నటించారు. కాళోజీ తెలంగాణ ఉద్యమానికి, సామాజికి ఉద్యమానికి ఆయన ఇచ్చిన స్ఫూర్తిని వివరించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని కళాకారులను సత్కరించి అభినందించారు.




కాళోజీ వేషధారణలో నటుడు

నిమ్స్‌లో ఘనంగా కాళోజీ జయంతి

సనత్‌నగర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి కాళోజీ జీవితం యువతకు ఆదర్శమని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ కాళోజీ ఆశించినట్లు స్వయం పాలనలో రాష్టం ఎంతో అభివృద్ధి చెందిదని, ముఖ్యంగా వైద్య రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పేదలందరికీ ఆరోగ్యశ్రీలో మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రర్ డా.శాంతివీర్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజ్ కుమార్, శ్రీనివాస్ రావు, లైజనింగ్ ఆఫీసర్ మార్త రమేష్, రాధిక తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

గర్భిణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ నీలిమ ఆస్పత్రిలో సోమవారం నిర్వహించిన గర్భిణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నీలిమ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ మాట్లాడుతూ నొప్పులు లేని ప్రసవం సదుపాయాన్ని అందించడానికి 24 గంటలు తమ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. గర్భిణులకు చేయూత అందించడానికి ప్రతి నెలా 9వ తేదీన నీలిమ-9 పేరుతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఉచిత భోజనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, అశోక్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది